క్లుప్తంగా

27న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

త్రిపురారం : మండల కేంద్రంలో ఈ నెల 27న బుసిరెడ్డి ఫౌండేషన్, అరుణ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు అరుణ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 50 వేలు, షీల్డ్, రెండో బహుమతి రూ. 30 వేలు షీల్డ్, మూడో బహుమతి రూ. 20 వేలు, షీల్డ్, నాలుగో బహుమతి రూ. 12 వేలు, షీల్డ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రికెట్ క్రీడా పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ. 1000తో ఈ నెల 26వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు తీసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9666984830 నంబర్‌ను సంప్రదించవ్వని కోరారు.

స్టడీ మెటీరియల్ అందజేత

త్రిపురారం : మండలంలోని లోక్యా తండాలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో గ్రూప్–2, గ్రూప్–4 ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టెబోయిన అనిల్ కుమార్, హనుమంతు నాయక్, కాంతా రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా రమణాచారి

వేములపల్లి : మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన నర్సింగోజు రమణాచారి ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈమేరకు గురువారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య రమణాచారికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, యరగాని నాగన్నగౌడ్, శంకర్ నాయక్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

25న క్రికెట్ జిల్లా జట్ల ఎంపిక

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జూనియర్, సీనియర్ ఇంట్ జిల్లా వన్డే లీగ్ పోటీలకు అండర్ 19, 25 నల్లగొండ జట్లను ఈ నెల 25న స్థానిక క్లియో స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఎంపిక చేయనున్నట్లు టాక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, భరత్‌రెడ్డి లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వైట్ డ్రస్, షూ ధరించి సొంత కిట్‌తో పాటు పదో తరగతి మెమో, బర్త్ సర్టిఫికెట్ తీసుకుని సకాలంలో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు జిల్లా ట్రైనర్ కావలి వెంకన్న సెల్: 99891 68171 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారాన్ని అరికట్టాలి

హాలియా : ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ నేడు సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, వ్యాన్ ఫీజు, బట్టలు, బూట్లు, టై, బెల్టు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవన్, నయీం భాష ఉన్నారు.

మరోసారి దేశ ప్రధాని నరేంద్రమోదీనే

మిర్యాలగూడ టౌన్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీ సాధించి మరోసారి నరేంద్రమోదీనే ప్రధాన మంత్రి అవుతారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు, నాయకులు ముదిరెడ్డి విష్ణువర్ధర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 45, 124 బూత్‌లలో 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమం ద్వారా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, బాషబోయిన అంతయ్య, అలుగుబెల్లి రాఘవారెడ్డి, రావర్తి శ్రీనివాస్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు ట్యాబ్‌ల పంపిణీ

చందంపేట : చందంపేట మండలంలోని 18 ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన ట్యాబ్‌లను గురువారం ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ సామ్యానాయక్ ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు లోక్యనాయక్, ముజీబ్, ధర్మానాయక్, జగన్, చంద్రశేఖర్, శ్రీనివాస్, బాలు, యాదయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని బుగ్గతండాకు చెందిన వాంకుణావత్ మంగ్తాకు చెందిన పాడి ఆవు విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందింది. మేత కోసం వెళ్లిన పాడి ఆవు గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృత్యువాతపడింది. మృతి చెందిన ఆవు విలువ రూ.40వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

తెలంగాణ అమరవీరులకు నివాళి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్థూపాల వద్ద, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. అలాగే అమరవీరుల తల్లిదండ్రులను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. – సాక్షి, నెట్‌వర్క్


మిర్యాలగూడ టౌన్ : ఎంపీడీఓ కార్యాలయంలో మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


నందికొండలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కౌన్సిలర్లు, కమిషనర్


త్రిపురారంలో అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ అనుముల పాండమ్మ


నిడమనూరు : గిరిబాబు తల్లిదండ్రులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


మాడుగులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో మౌనం పాటిస్తున్న అధికారులు


దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి : గ్రామపంచాయతీ కార్యాలయంలో..


తిరుమలగిరి(సాగర్)లో..


పెద్దవూర : ప్రతిజ్ఞ చేస్తున్న ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు


అడవిదేవులపల్లి : మౌనం పాటిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు


నిడమనూరు : పిల్లి గిరిబాబు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ అమరవీరుడు రావులపెంట భిక్షం చిత్రపటానికి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులోగల అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అమరుల త్యాగం వెలకట్టలేనిదని, వారి త్యాగ ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించి అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ 14 ఏళ్ల పాటు కొట్లాడారన్నారు. సీఎం కేసీఆర్‌కు అండగా అనేక మంది యువత అండగా నిలిచారన్నారు. రాష్ట్ర సాధన కోసం అమరులైన ఒకొక్క కుటుంబానికి రూ.10లక్షల చొప్పున నగదు అందించడమేకాకుండా కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

యోగాను అలవాటు చేసుకోవాలి

ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగాను అలవాటుగా చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పతాంజలి యోగా ఆధ్యాత్మిక సంస్థ గ్రంథాలయం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల సమ్మిడి వీరారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రపంచ యోగ దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోల సైదులు, వెంకటేశ్వర్లు, పతాంజలి నిర్వాహకులు లక్ష్మయ్య, రాజయ్య, రామారావు, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్

మిర్యాలగూడ టౌన్ : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మిర్యాలగూడకు చెందిన గాదగోని మహేష్‌గౌడ్‌ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గండిచెరువు వెంకన్న గురువారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని ఉద్యమాలను చేపడతానన్నారు. అదే విధంగా సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు గండిచెరువు వెంకన్నతో పాటు జిల్లా, రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.


నియామకపత్రం అందుకుంటున్న మహేశ్‌గౌడ్

బీసీ గురుకులాలకు సొంత భవనం నిర్మించాలి


బీసీ గురుకులం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : అద్దె భవనాల్లో నడుస్తున్న బీసీ గురుకులాలకు తక్షణమే సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ వద్ద గల గురుకుల పాఠశాల ఎదుట ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్‌లు మాట్లాడారు. దామరచర్ల బీసీ గురుకుల పాఠశాలలో ఒకే భవనంలో దేవరకొండ, తుమ్మడం, దామరచర్ల పాఠశాలతో పాటు కళాశాల ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు శంబయ్య మాదిగ, చంద్రబాబు, విజయ్, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేవి చౌకబారు రాజకీయాలు'

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి చేపట్టిన గిరిజన చైతన్య యాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే భగత్ చౌకబారు రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జానారెడ్డి చేసిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని, ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఎక్కడా తట్టెడుమట్టి కూడా తీయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీమాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నిడమనూరు జెడ్పీటీసీ రామేశ్వరిమట్టారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు వల్లపురెడ్డి, శాగం పెద్దిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, అల్వాల సర్పంచ్ పాపిరెడ్డి, ముని నాయక్, అంజి, వెంకన్న, హరినాయక్, నాగేష్ నాయక్, సాలయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మాడుగులపల్లి : ప్రమాదవశాత్తు మృతి చెందిన గొర్రెల, మేకల పెంపకందారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని కుక్కడం గ్రామంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇటీవల మండలంలోని పాములపాడు గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన గోపి కుటుంబాన్ని సర్కారు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకటేశ్వర్లు, శంకర్ యాదవ్ తదితరులున్నారు.

కేజీబీవీ భవన నిర్మాణం పూర్తి చేయాలని వినతి

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు సైదానాయక్ తదితరులున్నారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు


దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న శంకర్‌నాయక్, బాలునాయక్


దేవరకొండ : కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


దేవరకొండ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల దగా నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి, వరలక్ష్మి, ఎం.ఏ.సి రాజ్‌ఖాన్, గోవర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఎండీ.యూనూస్, లెండాలె మోహన్, రాజేశ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కాసర్ల వెంకటేశ్వర్లు, వేమన్‌రెడ్డి, కృష్ణయ్య, కొర్ర రాంసింగ్, కుమార్‌నాయక్, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి జాతీయ కో–ఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. దశాబ్ది దగా కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కేతావత్ బీల్యానాయక్, రవినాయక్‌లతో కలిసి గురువారం దేవరకొండ పట్టణంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, రాజశేఖర్‌రెడ్డి, కేతావత్ శ్రీధర్, విజయ్, నాగరాజు, కిరణ్‌నాయక్, జైపాల్‌నాయక్, మనోహర్, సుమన్, మల్లేష్, బాలాజీ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్నయాదవ్ అన్నారు. గురువారం ఆయన దామరచర్ల మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధనావత్ కిషన్‌నాయక్, కోటిరెడ్డి, సాంబయ్య, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే.!


పొలంలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలను చూపుతున్న రైతులు

మాడుగులపల్లి: మండలంలోని ఇందుగుల పంచాయతీ ఆవాసం మలపరాజుగూడెంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. గుర్రం ప్రభాకర్‌రెడ్డికి చెందిన పొలంలో మనిషికి తగిలే ఎత్తులో ఉండడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. గేదెలు, జీవాలను మేపేందుకు వచ్చే వారు ఇటుగా రాకపోకలు సాగించే రైతులు ఆదమరిస్తే ప్రమాదం బారిన పడే అవకాశముంది. పలుచోట్ల విద్యుత్ లైన్లు కిందకు వేలాడుతున్నట్లు లైన్‌మెన్, ఏఈల దృష్టికి తీసుకెళ్లినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విద్యుత్ లైన్‌ను సరిచేయాలని కోరుతున్నారు. ఈవిషయంపై విద్యుత్ ఏఈ రమ్యారెడ్డిని వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాలేదని, త్వరలో విద్యుల్ లేన్ సరిచేస్తామని తెలిపారు.

సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుపరిపాలన ఫలాలను సమస్త సమాజానికి అందించడంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరులకు గుర్తుగా ముఖ్యమంత్రి కేసీఆర్ అమరుల స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి అమరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీలు మాధవరం సునీతజనార్ధన్ రావు,వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసిలు అరుణసురేష్‌గౌడ్, బాలునాయక్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ చింతపల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.


అమరుల స్థూ పం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ , తదితరులు

అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి


హాలియా : అమరుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్


గుర్రంపోడు : మోనికానిగూడెంలో పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో అనేక రంగాల్లో తెలంగాణ అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం హాలియా పట్టణంలో అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసి అమరులైన ముకుందాపురం గ్రామానికి చెందిన పిల్లి గిరిబాబు యాదవ్, చలకుర్తి గ్రామానికి చెందిన మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ అల్పాహారం చేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల తల్లిదండ్రులు, ఉద్యమకారులతో కలిసి ఎమ్మెల్యే అమరుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. అమరుల తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను అందజేసి మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, సంపత్‌కుమార్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య. మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు ఉన్నారు.

'మన ఊరు మనబడి'తో పాఠశాలలకు మహర్దశ

గుర్రంపోడు : 'మన ఊరు మన బడి'తో పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ చేకూరిందని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండలంలోని మోనికానిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన మౌలిక సదుపాయాలు, తరగతి గదులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, ఎంపీడీఓ సుధాకర్, మండల విద్యాధికారి రాము, గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వెంకట్రాంరెడ్డి, రాములు, హిమజ, శ్రీనయాచారి, రహనాకౌసర్, ఉపాధ్యాయురాలు అమృత, పలువురు సర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నారెడ్డి, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని వినతి

దేవరకొండ : దేవరకొండలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, కంబాలపల్లి వెంకటయ్యలు మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధిక ఫీజులతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పట్టికను ఏర్పాటు చేసేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎర్ర ఆంజనేయులు, అబ్దుల్ కలాం, చొల్లేటి భాస్కరాచారి, విఠలాచారి, కృష్ణమాచారి, భాష, ఏసు పాల్గొన్నారు.


ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సీపీఐ ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

మిర్యాలగూడ అర్బన్ : రైతుల నుంచి రూ.2వేలకు కొన్న వరి ధాన్యాన్ని రీ సర్క్యులేషన్‌చేసిన వరి విత్తనాల పేరుతో క్వింటాకు రూ.11 వేలకు అమ్మడం దారుణమని తక్షణమే అధికారులు స్పందించి వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ అధికారి రాధాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు ఎండీ.సయ్యద్, సింహాద్రి, వెంకన్న, రాము ఉన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో బొడుప్పల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నోముల పూజ కోరారు. గురువారం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ శంషొద్దీన్, ఎండీ.మన్సూర్‌బాబా ఉన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం మాలోతుతండాలోని ప్రాథమిక పాఠశాలలో బంజార మహిళా ఎన్‌జీఓస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆనంద్, పరిమళ సంయుక్త ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు పలకలు, నోటు బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు.

విద్యార్థులకు సన్మానం

అడవిదేవులపల్లి : జవహర్ నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులను గురువారం ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, ఎస్ఐ హరిబాబులు స్థానిక కేజా కాన్వెంట్ స్కూల్‌లో సన్మానించారు. సీటు సాధించిన వారిలో అడవిదేవులపల్లి మండలంలోని దూద్యతండాకు చెందిన కుర్ర అశోక్, కేతవాత్ నర్సింహ్మా, కుర్ర మనోహర్‌లును ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గారగాని జనార్ధన్, ప్రిన్సిపాల్ రాపోలు అవినాశ్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.